ఓటు ద్వారానే బంగారు భవిత

ఓటు ద్వారానే బంగారు భవితకు బాటలు వేయటానికి సాధ్యం అవుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించి ఓటు ప్రాముఖ్యత అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎన్. వైకుంఠం, ఎస్‌కె జానీపాషా, నరేష్, శ్రీనివాసరావు, అహ్మద్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్, జనవరి 25 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కమలాకర్, శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ చెన్నయ్య, నర్సయ్య, వీఆర్వో సూర్యనారాయణ, జానకీనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఉపేందర్‌రెడ్డి, వైకుంఠం, జానీపాషా, నరేష్, శ్రీనివాసరావు, మొయినుద్దీన్ నాగార్జున పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ఓటర్ల దినోత్సవం సందర్భంగా నేరేడుచర్లలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణ మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ మహ్మద్ అలీ, వీఆర్వో రమణా రావు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి, జనవరి 25: ప్రపంచ